గ్రామసభకు అధికారులు హాజరు కావాలి



ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు అధికారులు వచ్చేవరకు గ్రామసభ నిర్వహించరాదని గ్రామ నాయకులు కనకరాయుడు గుర్రాల నర్సిములు , అనిల్ , చిన్నబాబు , కురువ నర్సింలు, చాకలి హనుమంతు, రాములతో పాటు గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. గ్రామంలోని ఎస్సీ వాడలో డ్రైనేజ్ సమస్య , వడ్డగిరి లో కరెంట్ సమస్య సీసీ రోడ్డు తదితర సమస్యలు గ్రామంలో నెలకొన్నాయని గ్రామ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని అనుకున్నా గ్రామసభకు అధికారులు రాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామసభ జరపరాదని కోరారు.

నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
గురువారం జనవరి 18, 2024 www.navatelangana.com

నర్సరీ పరిశీలన



బాలానగర్ : వచ్చే వర్షాకాలానికి మొక్కలు నాటేందుకు గురువారం నుంచే నర్సరీలలో విత్తనాలు సిద్ధం చేస్తున్న ఈజీఎస్ సిబ్బంది బుధవారం బాలానగర్ మండలంలోని గుండేడు గ్రామంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి నర్సరీలలో విత్తనాలను ఎలా శుద్ధి చేస్తూ విత్తుతున్న సంఘటనలను పరిశీలించారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ నాటిన మొక్కలను నీరు పోసి పెంచే బాధ్యత అధికారుల దేనని అన్నారు. ఇప్పటికైనా రోడ్డు విరుపకళా బంజరు భూములలో పెట్టిన చెట్లకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ద్వారా మొక్కలన్నిటికీ వారానికి రెండుసార్లు నీటిని సరఫరా చేస్తున్నామని, చనిపోయిన మొక్కలచోట ఇతర మొక్కలను నాటుతున్నామని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సై..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల గురి
- ఆశావహుల కసరత్తులు
- గెలుపుగుర్రాలపై ఆరా..
- రెండు ఎంపీ సీట్లను కైవసం చేసుకునేందుకు యత్నం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజకీయ పార్టీలు పార్లమెంటు ఎన్నికలకుసై అంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ , బీజేపీలు ఎన్నికల వ్యూహ రచనలో నిమగ్నమయ్యాయి. ఆశావహులు టికెట్ల కోసం అప్పుడే పైరవీలు మొదలుపెట్టారు. నాగర్‌కర్నూల్ మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించడానికి తమకున్న సర్వశక్తులను వడ్డిస్తున్నారు. ఇప్పటివరకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారి కంటే బయట గెలుపు గుర్రాల కోసం రాజకీయ పార్టీలు అన్వేషణ మొదలు పెట్టాయి. పట్టు సాధించడానికి కాంగ్రెస్ ఉనికిని కాపాడుకోవడానికి బీఆర్ఎస్, జాతీయ పార్టీ బీజేపీ సైతం పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలని తహతహలాడుతున్నాయి.













మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం..

పార్లమెంటు నియోజకవర్గం మహబూబ్‌నగర్ ఈ సారి ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. ముఖ్యంగా మొన్నటి వరకు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ కేంద్రంలో ఏలు బడిలో ఉన్న బిజెపి సైతం చక్రం తిప్పేందుకు సిద్ధమవుతున్నాయి. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఏడు స్థానాలను గెలిచి క్లీన్ స్వీప్ చేసింది. ఇదే దూకుడుతో పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. ముఖ్యంగా తాజా ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమారుడు మన్నె జీవన్ రెడ్డిని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. జీవన్ రెడ్డి తిరుమల తిరుపతి బోర్డు సభ్యునిగా గతంలో పనిచేశారు. బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ బలోపేతం కోసం ఆయన విశేష కృషి అందించారు. అనూహ్యంగా జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎదురుదెబ్బ తగిలింది. బి ఆర్ ఎస్ నుండి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బరిలో నిలుస్తారనే ప్రచారం ఉంది. గతంలో ఎంపీగా పనిచేసిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఈ సారి టికెట్ రావడం కష్టం అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇక కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఎంపీగా పోటీ చేయడానికి ఎమ్మెల్యేగా బరిలో నిలువలేదు. అందుకే అధిష్టానం వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి పార్టీ సీనియర్ నాయకులు శాంతి కుమార్ పోటి చేయడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇక్కడి నుంచి పోటీ చేయాల నుకున్న డీకే అరుణ, ఏపీ జితేందర్ రెడ్డిల రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. గత ఎన్నికల్లో జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి గెలవడం ఉద్దేశంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని విమర్శలు లేక పోలేదు. డీకే అరుణ మేనల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సహకరించారన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే ఈ సారీ బీజేపీ అధిష్టానం శాంతికుమార్ వైపు మొగ్గు చూపి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం..



నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎంపీ మల్లు రవిని బరిలో దించుతారనే చర్చ సాగుతోంది. మరో మాజీ ఎంపీ మంద జగన్నాథం సైతం టికెట్ను ఆశిస్తున్నారు. అధిష్టానం మాత్రం కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన మల్లు రవి వైపే ముగ్గు చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి తాజా ఎంపీ పోతుగంటి రాములు మరోసారి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో గువ్వల బాలరాజు. గెలుపు కోసం కృషి చేయలేదని ఆరోపణలు ఉన్నాయి. అందుకే అధిష్టానం ఈ సారి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వైపు మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2014లో ఒకసారి ఎంపీగా పోటీ చేసిన గువ్వల మరోసారి తన సత్తాను అదృష్టం పరీక్షించుకునే అవకాశం వచ్చింది. బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన బంగారు శృతి హాజాగా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన సతీష్ మాదిగ పోటీపడుతున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి పోటీచేసిన వారిలో ఇప్పటివరకు స్థానికేతరులే ఉన్నారని , అందుకే స్థానిక నాయకుడైన తనకు అవకాశం కల్పించాలని సతీష్ మాదిగ కోరుతున్నారు.

సమీక్ష, సమావేశాలు..

మరో రెండు నెలల్లో పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. 17 తేదీలో బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించింది. గతంలో బీఆర్ఎస్ ఓటమి పాలైన తీరు ఎవరెవరూ సహకరించారన్న ప్రధాన ఎజెండాలతో సమీక్షలు జరుగుతున్నాయి. ఇదే సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జీలు పార్లమెంటు గెలుపు బాధ్యత తదితర అంశాలతో పాటు అభ్యర్థి పేరును సైతం ప్రాథమికంగా ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు సైతం సమీక్ష సమావేశాలకు సమాజం అవుతున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల విజయాలను దృష్టిలో పెట్టుకొని మరోసారి పట్టు సాధించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. జాతీయ పార్టీ బీజేపీ సైతం పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రెండుసార్లు ఢిల్లీకి పిలిపించుకొని పార్లమెంటు ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం. సీఎం విదేశీ పర్యటన అనంతరం రెండు పార్లమెంట్ నియోజకవర్గాల విస్తృత సమావేశాలు ఏర్పాటు చేసి అభ్యర్థి ఎంపికలో తుది నిర్ణయం తీసుకుంటారని ప్రచారం సాగుతోంది. మరో బహుజన సామాజిక వర్గమే ఏజెండాగా పనిచేస్తున్న బీఎస్పీ సైతం అభ్యర్థుల కసరత్తును ప్రారంభించింది. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి జయ ప్రదయాలపై చర్చించారు. మునుముందు ఎలాంటి నిర్ణయం తీసుకున్న కలిసి పని చేయాలని, పార్టీ కార్యకర్తలను ఆదేశించారు. ప్రధానంగా సీపీఐ, సీపీఎం జనసేన సీపీఐఎంఎల్ ప్రతిఘటన వంటి పార్టీలు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

క్రీడలను ప్రోత్సహించాలి

- సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఐటీయూ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. బుధవారం టౌన్ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో కాలనీ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ క్రీడల కారులకు గతప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో ఎక్కడ కూడా క్రీడాకారులు క్రీడల కొరకు శిక్షణ పొందడం లేదన్నారు. పేరుకే క్రీడా ప్రాంగణాలు నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడలకు పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే కోర్టులను నియమించాలన్నారు. ఈ క్రీడాకారులలో వారి సృజనాత్మకతను బయటికి తీసేందుకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతిని పండుగ సందర్భంగా కాలనీలో చైర్ గేమ్, పరుగు పందెం అమ్మాయిలకు అబ్బాయిలకు వేరువేరుగా నిర్వహించడం జరిగింది. పండుగల సందర్భంగా ప్రభుత్వమే గ్రామాలలో పట్టణాలలో పోటీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో క్రీడాకారులకు అనేక అవమానాలు జరుగుతున్న దేశ ప్రధాని నోరు మెదపడం లేదన్నారు. ఈ పోటీలలో కాలనీలోనే పిల్లలు 30 మంది అబ్బాయిలు, పదిమంది అమ్మాయిలు పాల్గొన్నారు. చైర్ గేమ్ లో ప్రథమ బహుమతి శ్రీ వర్ష, ద్వితీయ బహుమతి మానవి, అబ్బాయిలు ప్రథమ బహుమతి యాదగిరి, ద్వితీయ బహుమతి భాను ప్రకాష్, పరుపు పందెంలో తమ ప్రథమ బహుమతి లక్ష్మీకాంత్, ద్వితీయ బహుమతి కన్నయ్య, వీరితో పాటు ఈ ఆటలలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్, సాయిబాబా, శివకుమార్, కాలనీ మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

బొక్కల పరిశ్రమను ఎత్తివేయాలి

- సీపీఐ(ఎం) ప్రజాసంఘాల డిమాండ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భూతప్పూర్ మండల సమీపంలో ఉన్న బొక్కల పరిశ్రమను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ మండలం గాజులపేట శివారులోని బొక్కల పరిశ్రమను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ యాదవ్‌లు పరిశ్రమను సందర్శించి పరిశ్రమ ద్వారా దుర్వాసన వెదజల్లుతున్నట్లు గాజులపేట గ్రామస్తులు బృందానికి తెలిపారు. ఎముకల పరిశ్రమతో నీరు కాలుష్యం, వాయు కాలుష్యంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతున్నదని, దీని చుట్టుముట్టు రైతులు గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ,వాసనను భరించలేక అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు నాయకుల దృష్టికి తెచ్చారు . ఈ పరిశ్రమ నెలకొల్పి గత ఆరేడు సంవత్సరాల నుంచి చుట్టుముట్టు పొలాల రైతులు, గాజులపేట, తాటికొండ వరకు రాత్రివేళ గాలికి దుర్వాసన వెదజల్లుతున్నదని, పశు కళేబరాల నుంచి ఎముకలు , పశువుల కొమ్ములు , కాళ్ల గెట్టెలు తదితర వాటిని తెచ్చి పరిశ్రమలో నూనె తీస్తున్నారని. దీంతో దుర్గంధం వెదజల్లుతుందని, తక్షణమే పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , మల్లెల మాణిక్యం రాజు, భాను ప్రసాద్ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి సతీష్ మాదిగను.. బహిష్కరించడం అప్రజాస్వామికం

- సస్పెండ్ చేస్తూ వివరణ అడగడం బీజేపీకే చెల్లు
- జిల్లాలోని దళిత సంఘాల ఆరోపణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రముఖ సామాజిక ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన సతీష్ మాదిగను బీజేపీ నుంచి ఏకపక్షంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం అత్యంత దారుణం అని మాదిగ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగిడి చెరువు వెంకటస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీలో పని చేస్తూ అనతి కాలములోనే అచ్చంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సతీష్ మాదిగపై రాష్ట్ర బీజేపీ నాయకులు జిల్లా ఇన్చార్జీలు ఆయనపై కుట్ర పన్నారని మండిపడ్డారు. నామినేషన్ వేసిన తర్వాత చివరి తేదీ నాటికి బీఫాం ఇవ్వకుండా ఇతరులను ప్రోత్సహించడం అత్యంత దారుణం అన్నారు. స్థానికంగా ఉంటూ బీజేపీ ప్రచారం కోసం అహర్నిశలు కృషి చేసిన సతీష్ మాదిగ స్థానికంగా లేదంటూ... అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేకు అమ్ముడుపోయారని నానా రకాల విమర్శలు చేసి సతీష్ మాదిగను పోటీల్లో లేకుండా చేయడానికి చేయాల్సిన కుట్రలు అన్ని చేశారని ధ్వజమెత్తారు. చివరికి పార్టీ నుంచి ప్రచారం కోసం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుపడిన జిల్లా రాష్ట్ర నాయకులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. ఇక్కడి నుంచి నాకు ఎక్కువ ఓట్లు వస్తే రేపు జరిగే పార్లమెంట్ ఎన్నికలలో అడ్డు వస్తాడు అన్న నేపంతో వీళ్ల చేయాల్సిన కుట్రలన్నీ చేసి సతీష్‌ను రాజకీయంగా దెబ్బతీశారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా భయపడకుండా బీజేపీ కార్యకర్తలు నాయకులు దూరంగా ఉన్నప్పటికీ వ్యక్తిగత పలుకుబడితో అచ్చంపేటలో ప్రచారం నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఎలక్షన్ క్యాంపినర్లను సైతం రాకుండా అడ్డుకున్నారని వారన్నారు. ఎవరూ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎస్సీ నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ పార్లమెంటు నుంచి మాదిగ సామాజిక వర్గానికి చెందిన సతీష్ మాదిగ ను గెలిపించి తీరుతామని హెచ్చరించారు.

మా ఇండ్లు.. మాకు ఇప్పియ్యండి

- నిరుపయోగంగా డబుల్ బెడ్రూంలు
- పట్టాలు ఇచ్చారు.. తాళాలు మరిచారు



బాలానగర్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు నిర్మించి అర్హులకు ఇవ్వకుండా కాలయాపన చేయటంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయి. బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీలలో గౌతాపూర్. గ్రామంలో పెద్దయ్య పల్లి లో పెద్దాయి పల్లి డబల్ బెడ్ రూమ్ లను నిర్మించారు. పేదలకు పంపిణీ చేయకపోవడంతో జడ్చర్ల నియోజకవర్గం టి పి సి సి ఇంచార్జ్ జనంపల్లి అనిరుద్ రెడ్డి నియోజకవర్గంలో పాదయాత్రలో భాగంగా గౌతాపూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు ఇవ్వాలని లేనిపక్షంలో తాళాలు పగలగొట్టి పేదలకు పంపిణీ చేస్తానని నాడు జనంపల్లి అనిరుద్ రెడ్డి గౌతాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్‌లో ముందు ధర్నా నిర్వహించారు. ఎన్నికల సమయంలో జడ్చర్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల సమయంలో అర్హులకు గ్రామములో రచ్చకట్ట వద్ద లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు .నేటి వరకు లబ్ధిదారులకు తమ ఇంట్లు స్వాధీనం చేయకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నాయి.

నాటి కాంగ్రెస్ అభ్యర్థి .. నేడు జడ్చర్ల ఎమ్మెల్యే..

జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు జడ్చర్ల గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. గెలుపొందారు ఇప్పుడైనా గౌతాపూర్. పెద్దాయపల్లి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను పంపిణీ చేస్తారా అని ప్రశ్నార్థకంగా మిగిలింది స్థానికులు అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరారు.

గ్రామీణ క్రీడలు ఐక్యతను పెంపొందిస్తాయి

- జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి
- విజేతలకు బహుమతుల ప్రదానం



ఊరుకొండ : ఎందరికో ఆదర్శంగా నిర్వహి స్తున్న గ్రామీణ క్రీడలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయని.. శారీరక దారుఢ్యానికి.. మా నసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహ దపడ తాయని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరి ధిలోని జకినాలపల్లి, ఇప్పపాడు, అమ్మపల్లి తం డాలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహి ంచిన వాలీబాల్ క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ అనిల్ రెడ్డి నగదుతో పాటు షీల్డ్ లు ప్రధానం చేశారు. జకినాలపల్లి గ్రామంలో ప్రథమ బహుమతి 10వేలు, ఇప్పపహాడ్ గ్రామంలో ద్వితీయ బహుమతి 10వేలు, అమ్మపల్లి తండాలో ప్రథమ బహుమతి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అందజేశారు.క్రీడాకారులు గెలుపు ఓటములు సహ జం అని.. ఐకమత్యంగా మెలగాలని సూచించారు. ఆయా గ్రామాల్లో క్రీడాకారులు తమకు ఎంతగానో సహకరించిన జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డిని పూలమాలలు,శాలువాలతో సత్కరిం చారు. కార్యక్ర మంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతి ని ధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీలనాయకులు,కార్యకర్తలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో .. 8 కేజీల కణితి తొలగింపు

- వైద్య నిపుణులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మంతటి గ్రామానికి చెందిన అలివేలమ్మ భర్త వెంకటయ్య వయస్సు 47 సంవత్సరాల పేషెంట్ ఎన్నో రోజుల నుంచి విపరీతమైన కడుపు నొప్పి రక్త స్రావం తో బాధపడుతూ ఉండేది. కడుపునొప్పి, రక్తస్రావం తో నొప్పి భరించలేక వివిధ ఆస్పత్రులలో తిరుగుతూ ఎక్కడ చూపించుకున్న తక్కువ కాకపోవడంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ని సంప్రదించగా ఆయన కడుపు స్కానింగ్ చేసి 20 సెం మీ గర్భసంచి కణితి ఉందని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది .వైద్య భాషలో దానిని ఫైబ్రాయిడ్ యుటేరస్ అని పిలుస్తారని అందులో దాదాపు 5 గడ్డలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని డాక్టర్ తెలిపారు. రోగికి 6 బాటిల్ల రక్తం ఎక్కించిన తర్వాత జిల్లా కేంద్రంలోని అనితా కేర్ వెల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి దాదాపు 8 కిలోల బరువు గల కణితిని విజయవంతంగా తొలగించడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు కణితిని క్యాన్సర్ మార్పులు జరిగింది లేనిది తెలుసుకొనుటకు పథాలోజికల్ పరీక్షకు పంపించడం జరిగిందని ఇట్టి ఆపరేషన్ విజయవంతం చేయడానికి ఆరు మంది వైద్య బృందం పనిచేసినట్లు తెలిపారు ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు జనరల్ సర్జన్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య తో పాటు డాక్టర్ మాణిక్యాల మనీషా పీజీ గైనకాలజిస్ట్ డాక్టర్ మాణిక్యాల అమిత్ కుమార్ పీ జి జనరల్ సర్జన్ డాక్టర్ ఎం ప్రభు అనస్థీషియ డాక్టర్ రామకృష్ణారెడ్డి అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడెడ్ టెక్నాలజీపై.. రైతులకు అవగాహన



తిమ్మాజిపేట : వరి పంటలో వెదజల్లే పద్ధతి డ్రమ్ సీడెడ్ టెక్నాలజీ నర్సరీ నిర్వహణపై రైతులకు వివరించారు. మండలంలోని ఆవంచ గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రైతులకు వరి పంట సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం రైతు సురేందర్ రెడ్డి వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. యూరియా వాడకము పై అవగాహన కల్పిస్తూ మొక్కజొన్న ఐదు ఆకుల దశకు చేరుకున్న తదుపరి నత్రజనిని వినియోగించుకుంటుందన్నారు. అదే గ్రామానికి చెందిన రైతు రాములు తన వ్యవసాయ పొలంలో వేసిన మిరప పంటను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్య క్రమంలో రావేపు విద్యార్థినిలు జయశ్రీ అంకిత సపురా శ్రీజ తదితరులు ఉన్నారు.



యూటీఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యుటిఎఫ్)2024 డైరీ, క్యాలెండర్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అడిషనల్ కలెక్టర్ సుచిత్ర గంగ్వార్ లు బుధవారం ఆవిష్కరించారు. వనపర్తి జిల్లా అధికారిక సమీక్ష సమావేశానికి సమీకృత భవనానికి విచ్చేసిన సందర్భంగా వారు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, కోశాధికారి కారి హమీద్, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శు బి.వెంకటేష్, లక్ష్మణ్ గౌడ్, ఎ.వెంకటేష్, నరేందర్, సూరయ్య, జి.కృష్ణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2004 2005 సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు బుధవారం మండల కేంద్రం సమీపంలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అప్పట్లో హెచ్ఎం రఘునాథం, మధు,రాధారాణి, మన్నెమ్మసుబ్బలక్ష్మి, శ్రీనివాస శర్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు ఉద్యోగాలు వ్యాపారాలు ఇతర ప్రాంతాల్లో విద్యార్థులు అనంతరం ఒకరినొకరు పరిచయాలు చేసుకోవడం తాము ఏ రంగంలో స్థిరపడ్డాము వంటి వివరాలు కుటుంబ వివరాలను తమ ఆప్తుల దగ్గర పంచుకున్నారు తాము చదువుకున్న పాఠశాలను, విద్యను బోధించిన గురువులను చూసి ఎంతో ఉద్వేగానికి లోనయ్యారు ఫంక్షన్ హాల్ లో తమ విద్యను బోధించిన ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థులందరూ గ్రూప్ ఫోటో దిగారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ న్ఆయు విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు వారిదిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నాయకులు తులసి రాజు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, మాజీ జెడ్పిటిసి బాలకిష్టన్న, కాంగ్రెస్ కార్యదర్శి అబ్దుల్, కాంగ్రెస్ నాయకులు ఖాజన్న, వెంకటన్న, శ్రీను, బాల గౌడ్, కే.రాజు, చెన్నయ్య, విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణా కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-పానగల్

సీపీఐ(ఎం) రేమద్దుల గ్రామ కమిటి ఆధ్వర్యంలో ధాతల సహాయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పి.మధు, జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ధాతలకు అభినందనలు తెలుపుతూ కంప్యూటర్ శిక్షణ కేంద్రం సేవలను గ్రామంలోని విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, వేణుగోపాల్ గ్రామ కన్వీనర్ వెంకటయ్య, శాఖాకార్యదర్శులు వెంకటయ్య, అంజనేయులు, ఖాజా, మల్లేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ-ఆత్మకూరు

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతులకు అండగా ఉండి ఆదుకుంటామని శ్రీహరి అన్నారు .బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని రైతులు వనపర్తి కలెక్టర్ కార్యాలయం నందు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ గారికి తెలిసి రైతులకు సహకరించాలని కోరారు. దీనితో రేపటి నుండి మూడు రోజులపాటు సాగునీరు విడుదల చేసే విధంగా ఆరు తడి పంటకు నీటి విడుదల చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు .ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల ఆయకట్టు రైతులు డి 6 ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, నియోజకవర్గ నాయకులు తులసి రాజు , మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,మాజీ జెడ్పిటిసి బాలకిస్టన్న, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు దినోత్సవాలు : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి

జనవరి 20, 21తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. జనవరి, 20, 21 శని ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కింద ప్రతి బి. ఎల్. ఒ తన పోలింగ్ కేంద్రంలో ఉంటారని, అక్కడ ఫారం 6 తీసుకొని లేదా ఆన్లైన్ ద్వారా తమ పేరు ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు సైతం తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే రూపొందించిన ఓటరు జాబితాలో తమ పేరు లో తప్పులు ఉన్న లేక పోలింగ్ స్టేషన్ మార్చుకోవాలని అనుకున్న ఫారం 8 ద్వారా మార్చుకోవచ్చు అని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రోజులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్ధాంతరంగా ఆగిన రోడ్డు పనులు ప్రారంభమయ్యేనా..?







నవతెలంగాణ-వీపనగండ్ల

ప్రజల సౌకర్యార్థం మండల పరిధి లోని గోపాల్‌దిన్నె నుండి రంగవరం గ్రామం వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణానికి 13.4.2018 తేదీన అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.కోటి 15లక్షల వ్యయంతో నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రంగవరం గ్రామ సమీపంలో ఉన్న భీమా కాల్వ పక్కన శిలాఫలకం వేసి శంకుస్థాపన చేపట్టారు. సంబంధిత కాంట్రాక్టర్ అప్పట్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మట్టి రోడ్డు వేసి అక్కడక్కడ పైపు కల్వర్టులు నిర్మాణం చేపట్టి వదిలేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు చేపట్టకపోవ దంతో గ్రామాల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే మట్టి రోడ్డు గుంతలమయమై నీరు నిలిచి ప్రయాణికులు వాహనాచోదకులు, పంట పొలాలకు వెళ్లే రైతులు, తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు ఆ రోడ్డుగుండ వెళ్తున్న సమయంలో నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించే సందర్భంలో అనేకసార్లు ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. పనుల విషయంలో అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజా ప్రతినిధులకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ఎన్నికల సందర్భంగా ప్రచారం కోసం వచ్చిన నాయకులకు నిలిచిపోయిన బీటీ రోడ్డు సమస్యపై ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలం గానే పనులు ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇంజనీర్లు మాత్రం కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి ముందుకు రావడంలేదని పేర్కొంటున్నారు. ఇటీవలే ఎన్నికలు పూర్తయ్యాయి కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. కనీసం ఇప్పటికైనా ఇంజనీర్లు మేల్కొని ఈ రోడ్డు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిధులు మంజూరాయి శంకుస్థాపనలు జరిగి నిలిచిపోయిన రోడ్డు పనులపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు..



రంగవరం నుంచి గోపాల్ దిన్నె మీదుగా వీపనగండ్ల మండల కేంద్రానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి రోడ్డు బాగు చేయించాలి.

-సుదర్శన్, రంగవరం గ్రామం

నిలిచిపోయిన బీటీ రోడ్డు పనులు చేపట్టాలి..



రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిలిచి పోయిన బీటీ రోడ్డు పనులు చేపట్టాలి.

-జయసుధ, సర్పంచ్ రంగవరం గ్రామం

రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి..



గోపాల్ దీన్నే నుంచి రంగవరం గ్రామం వరకు మట్టి రోడ్డు వేసి మట్టి రోడ్డు వేసి అక్కడక్కడ పైపు కల్వర్టులు నిర్మించి అసంపూర్తిగా ఉంచిన బీటీ రోడ్డు పనులను వెంటనే చేయాలి. రాత్రి సమయంలో గుంతల రోడ్లలో ప్రయాణిం చాలంటే ఇప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

-శేఖర్ రెడ్డి, గోపాల్దిన్నె గ్రామం

ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలి : మంత్రి

- గతం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలి
- ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా అధికారుల చర్యలు ఉండాలి
- రిపోర్టులు వాస్తవికంగా క్షేత్రస్థాయిలో ఉన్నది ఉన్నట్టు ఇవ్వాలి



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అధికారులు తమ శాఖల పనితీరును మెరుగుపర్చుకుని గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపించే విధంగా ప్రజలు మెచ్చుకునే విధంగా అధికారుల పనితీరు ఉండాలని మంత్రి ఆదేశించారు. బుధవారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో ప్రభుత్వ శాఖల పై మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలు సంఘటితమై ఉద్యమించడం వల్ల, అమరుల త్యాగాల పునాదులపై ప్రత్యేక తెలం గాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. శాంతి యుతంగా ఉద్యమించి, రాష్ట్రాన్ని సాధించుకుని ప్రపంచానికి, దేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదర్శంగా నిలిచారని కానీ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్లలో అనుకున్న ప్రగతిని సాధించలేక పోయామన్నారు. అన్ని రంగాల్లో పురోగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగలేదు కాబట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ఆలోచన విధానంలో, పని విధానంలో, బాధ్యతలు నిర్వర్తిం చడంలో స్పష్టమైన మార్పు కనబడే విధంగా అధికారులు ప్రజలకు గౌరవం, ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయం చేకూర్చాలని జిల్లా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజా సేవకులం మాత్రమే అనే విషయాన్ని గుర్తించాలన్నారు. సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా మసలుకోవాలని హితవు పలికారు. అంతిమంగా ప్రజల చేత శభాష్ అనిపించుకునేలా అధికారులు పని తీరు ఉండాలని చెప్పారు. మిషన్ భగీరథపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అధికారులు ఇస్తున్న లెక్కలకు క్షేత్రస్థాయిలో ఉన్న లెక్కలకు పొంతన లేదని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదన్నారు. ఏజెన్సీకి మిషన్ భగీరథ బిల్లులు ఇచ్చేముందు పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌ల సంతకాలు మాత్రమే కాకుండా గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులతో సైతం సంతకాలు తీసుకోవాలని సూచించారు. మరో పది రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని ఆలోగా తప్పుడు నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవిక నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అంశాల పై చర్చ నిర్వహించగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నివేదికను వినిపించారు. ధరణిలో ఇప్పటి వరకు 26,900 దరఖాస్తులు వచ్చాయని, అందులో ఇప్పటి వరకు 23వేల పై చిలుకు దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. మరో 3,500 దరఖాస్తులు ఆయా కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. స్పందించిన మంత్రి జూపల్లి ఇప్పటి వరకు కబ్జా అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గనులు, భూగర్భ శాఖకు సంబంధించి జిల్లాలో ఎన్ని మైన్స్‌లు ఉన్నాయి, వాటికి సంబంధించిన ఖనిజాలు ఎక్కడ వినియోగించారు. వచ్చిన ఆదాయం ఎంత, ఆదాయం ఎక్కడ వినియోగించారు. అనే పూర్తి నివేదికను వాస్తవికతతో తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అన్ని రకాల పనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబధిత శాఖల అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం కానీ వాటి గురించి పక్కన పెడితే నిర్మాణ పురోభివృద్ధిలో ఉన్న పనులను కాంట్రాక్టర్లు ఆపేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మారిందని, కొన్ని శాఖల్లో ఇంకా మాజీ ముఖ్యమంత్రి చిత్ర పటాలు వేసుకొని ఉన్నారని, వాటిని మార్చాల్సిందిగా సూచించారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల నుండి కుడి కాలువ ద్వారా యదావిధిగా నీరు పారుతుందని, ఎడమ కాలువకు మాత్రం ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. మక్తల్ నియోజక వర్గంలో ప్రస్తుత పంటకు కనీసం రెండు తడులకు సాగు నీరు అందించే విధంగా అధికారులను ఆదేశించాలని మంత్రిని కోరారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ అధికారులు తమ నివేదికలను వాస్తవిక దృక్పథం తో రూపొందించి ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు, అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్, ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిబాసు వర్ధంతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ



నవతెలంగాణ- వనపర్తి

జ్యోతిబసు 14వ వర్ధంతిని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిబసు చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బర్ మాట్లాడుతూ జ్యోతిబాసు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా 32 సంవత్సరాలు భారతదేశ చరిత్రలోనే ఏకైక ముఖ్యమంత్రిగా పనిచేశారని, పశ్చిమబెంగాల్ దేశంలోనే ఆదర్శంగా పరిపాలించారని భారత ప్రధానిగా అవకాశం వచ్చిన పార్టీ నిర్ణయం మేరకు ప్రధానమంత్రి పదవినే తృణపాయంగా వదిలేశారని అంత గొప్ప మహా నాయకుడు కామ్రేడ్ జ్యోతిబసు అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. భూ సంస్కరణల చట్టాలు అమలు చేస్తూ పేదలకు భూములు పంచిన చరిత్ర బెంగాల్లో జ్యోతిబాసుకే సాధ్యమైందని, విద్యా ఉద్యోగం అన్ని రంగాలలో బెంగాల్‌ను ప్రగతి పదములో నడిపించారని మతోన్మాదానికి వ్యతిరేకంగా ముందు నడిపించాలని ఆదర్శ కమ్యూనిస్టు నేతగా ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని గొప్ప వ్యక్తి జ్యోతిబాసుగారన్నారు. అలాంటి ఆదర్శ నేత అడుగుజాడలో సిపిఎం కార్యకర్తలు పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మండ్ల రాజు, సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి డీ.కుర్మయ్య, నాయకులు గంధం మదన్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, రైతు సంఘం నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు పి.మధు

నవతెలంగాణ- పానగల్

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు పి.మధు, సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ సంక్రాంతి పండుగ సందర్భంగా రేమద్దుల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని



మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలుగు తీయాలని అన్నారు. సరైన అవకాశాలు లేక యువత తప్పుడు దారుల్లో వెలుతున్నారని ఒలింపిక్స్, కామన్వెల్త్, ఆసియా గేమ్స్ వంటి క్రీడల్లో మన దేశం అట్టడుగు స్థానంలో ఉంటుందని నైపుణ్యం కలిగిన వారు ఉన్నకూడా సరైన వసతులు లేక చిన్న చిన్న దేశాలకన్న వెనుకబడి పోయామని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రెండు లక్షల మందికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేకపో యారని ఎన్నికల సందర్భంగా దేశంలో మతవిద్వేశాలు రెచ్చగొట్టి బీజేపీ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, వేణుగోపాల్, రాజు, ఐద్వా జిల్లా నాయకులు ఉమ, కవిత, సాయిలీల, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్, రైతు సంఘం జిల్లా నాయకులు భాస్కర్, వెంకటయ్య, సీపీఎం మండల నాయకులు ఎం.వెంకటయ్య, జి.వెంకటయ్య గ్రామ నాయకులు ఖాజా, మల్లేష్, నీరంజన్, రామచంద్రయ్య, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు జి.మహేష్ కార్యదర్శి భాస్కర్, కమలాకర్, శివరాజు, బాలకిషన్ వివిధ ప్రజా సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మదనాపురం

దళితుల బతుకులను మెరుగుపరిచేందుకు కేవీపీఎస్ అనేక పోరాటాలు చేస్తుందని కేవీపీఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం నాడు తహశీల్దార్ అబ్రహం లింకన్, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, మండల నాయకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడారు. నేటికీ దళితులు నివసిస్తున్న కాలనీలు సమస్యలకు నిలయాలుగా ఉంటున్నాయన్నారు. ప్రభుత్వం దళితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం) నాయకులు వెంకట్, నారాయణ, నాగన్న, రవీందర్ రెడ్డి, వేమన్న, సత్యశీల రెడ్డి, వడ్డే కృష్ణ, వడ్డే రాములు, శంకర్ యాదవ్, భూమా కృష్ణవర్ధన్, మహేష్ కుమార్, ఆవుల రాఘవేంద్ర, చెన్నయ్య, చిరంజీవి, మాసన్న, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత పట్టణంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఏపీఎల్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ , ద్వితీయ బహుమతుల దాత పిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సహకరించారు. ఇట్టి బహుమతులను మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి బుధవారం సాయంత్రం అమరచింత పట్టణంలో విజేతలకు బహుమతి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి.. ఆర్థిక సహాయం



నవతెలంగాణ- వనపర్తి

గుండెపోటుతో మరణించిన బర్షే కుటుంబానికి ఎమ్మెల్యే పూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందజేయించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంద్ర కాలనీ 5 వ వార్డుకు చెందిన గంధం రాములు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.ఈ సమాచారాన్ని వార్డుకు చెందిన కందికోట శ్రీను ఎమ్మెల్యే మేఘారెడ్డికి చేరవేయగా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ గారు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఆదిత్య లతీఫ్ అస్లాం పటేల్ సూరి అందరు కలిసి గంధం రాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎక్సైజ్, పర్యటక, పురవస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అదేవిధంగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కోడేరు మండల కేంద్రానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రావడంతో నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం నవ తెలంగాణ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో గత పదిహేను ఏళ్లుగా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆదర్శ యూత్ నూతన కార్యవర్గం బుధవారం (అడహక్ కమిటీ) ఎన్నుకున్నట్లు నూతన కమిటీ అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ పి.రాజీవ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా రాజీవ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా యం.రమేష్(టీచర్),ఉపాధ్యక్షునిగా పి. ప్రవీణ్, కోశాధికారిగా వార్డు సభ్యులు బి.మల్లేష్,కార్యవర్గ సభ్యులుగాబి.గణేష్,బి.నరేష్,బి.కుమార్,బి.శివ, ప్రచార కార్యదర్శులుగా యం. ఎల్లస్వామి,పి. భాస్కర్ లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజీవ్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం ఆదర్శ యూత్ ద్వారా మరింత విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

పెరుమాండ్ల భగవంతు మృతి



నవతెలంగాణ- తెలకపల్లి

సీపీఐ మాజీ తాలూకా కార్యదర్శి పెరుమాండ్ల భగవంతు(90) బుధవారం మరణించడంతో ఆయన భౌతిక దేహంపై సీపీఐ జిల్లా, మండల నాయకులు పార్టీ జెండాను కప్పి పుష్ప గుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.కేశవులు గౌడ్ మాట్లాడుతూ తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల భగవంతు సీపీఐ తాలూకా సెక్రటరీగా పనిచేస్తూ ఎన్నో ఉద్యమంలో పాల్గొని ఆనాటి పెద్దలు నాగయ్య గౌడ్, లక్ష్మయ్య చారి, ఆనాటి నవాబ్‌కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేశారని, పేదలకు గైరాను భూములను పంచివడం వంటి ఎన్నో కార్యక్రమలు చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరంలోని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.కేశవులు గౌడ్‌తో పాటు మండల నాయకులు, గ్రామ కార్యదర్శి బుగ్గస్వామి, సహాయ కార్యదర్శి, బిచ్చుల్, పెద్దలు రాములు, కరీం, మల్లేష్, పర్వతాలు, రాముడు, బాలకిష్టి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఖాతానికి లేగ్ దూడ మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన రైతు కర్తల దేవమ్మ పొలంలో మేతమేస్తుండగా లేగ దూడ విద్యుత్ షాక్ గురై మృతి చెందిందని బాధితురాలు దేవమ్మ తెలిపారు. హైటెన్షన్ వైర్ల నుంచి షాక్ రావడం వలన లేగ దూడ హై టెన్షన్ వైర్లు తాకడం వల్ల మృతి చెందినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆమె కోరారు.

సన్నాహక సమావేశంలో మండల నాయకులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశాలలో భాగంగా ముఖ్యనేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధికి సంబంధించి నియోజకవర్గ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన తరుణంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్‌రెడ్డితో పాటు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు సమీక్ష సమావే శంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ హుసేని, నాయకులు వెంకటస్వామి, స్వామి, జైపాల్ రెడ్డి, తారాసింగ్, కిల్లే మల్లయ్య వున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కాకం వెంకటయ్య గత 6 రోజుల కిందట అప్పులతో ఆత్మహత్య చేసుకునాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకొన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే తమ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబ సభ్యులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, వార్డు మెంబర్ కొల్లె ఈశ్వర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ : ఎమ్మెల్యే

నవతెలంగాణ- కందనూలు

నిజాలను నిర్భయంగా రాసే దినపత్రిక నవతెలంగాణ అని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నవతెలంగాణ 2024 సంవత్సరం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాపక్షం వహిస్తూ వారి గొంతుగా పనిచేస్తున్న పత్రిక అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందు, ఉదయ్, మోహన్ రెడ్డి, పాత్రికేయులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పరిపూర్ణం,



నాగర్‌కర్నూల్ రిపోర్టర్ బాదం పరమేశ్వర్, సీనియర్ రిపోర్టర్లు కందికొండ మోహన్, హకీం, కిషోర్, వెంకటస్వామి, మాధవరెడ్డి, అల్లంపల్లి రమేష్, హకీమ్, భరత్, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

హస్తకళలకు పెరుగుతున్న ఆదరణ

- ప్రదర్శనశాలలో అందమైన కళాకృతుల విక్రయాలు
- తక్కువ ధరలకు లభించడంతో కస్టమర్ల సంతృప్తి

నేటి కంప్యూటర్ యుగంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న హస్తకళకు తిరిగి ఆదరణ పెరుగుతుంది. అనాదిగా వారసత్వంగా వస్తున్న హస్తకళల మల్టీ నేషనల్ కంపెనీల పోటీని తట్టుకోలేక వాటిపై ఆధారపడ్డ కళాకారుల ఉనికి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఇటీవల జనం అభిరుచులు మారుతున్నడంతో ఎంతో ఆదరణగా చేతితో తయారు చేసిన కళాకృతులకు తిరిగి డిమాండ్ పెరిగింది.



నవతెలంగాణ-కందనూలు

నేటి ఆధునిక యుగంలో లేటెస్ట్ టెక్నాలజీతో పెద్ద పరిశ్రమలు ఫైబర్, ప్లాస్టిక్ తదితర పదార్థాలతో వస్తువులు బొమ్మలను ఆకర్షణీయంగా తయారు చేస్తున్న అలాంటి వాటిపైనే జనం ఆసక్తి చూపుతున్నారు. అయితే అనాదిగా వారసత్వంగా వస్తున్న హస్తకళ మాత్రం ఈమధ్య గడ్డుకలంగానే ఎదుర్కొంటున్నాయి. మల్టీ నేషనల్ కంపెనీలు పోటీని తట్టుకోలేక ఉనికిని కోల్పోతున్నాయి. అయితే మారుతున్న జనం అభిరుచులు తిరిగి చేనేత హస్తకళలకు ప్రాణం పోసుకుంటున్నాయి. కళాకారులు కూడా మారుతున్న కాలానికి కనుగుణంగా వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్లు కొత్త కొత్త కళాకృతులను తయారు చేస్తుండడంతో ప్రభుత్వాలు సైతం చేనేత హస్తకళకు ప్రోత్సహిస్తూ వారికి మార్కెటింగ్ అవకాశాలు కల్పించేలా దేశవ్యాప్తంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుండడంతో తయారుదారులే నేరుగా వినియోగదారులకు వస్తువులను



విక్రయించడంతో వారు లాభాలు గడిస్తుండడంతో పాటు వినియోగదారులకు తక్కువ ధరలకు లభించడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని లహరి గార్డెన్‌లో చేనేత హస్తకళ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 20మంది చేనేత కళాకారుల పాల్గొంటూ వారు తయారు చేసిన దాదాపు 200కు పైగా కొండపల్లి బొమ్మలు, హ్యాండ్లూమ్, దుస్తులు వివిధ రకాల గృహోపకరణ వస్తువులను విక్రయించడంతో జనం కొనుగోలు కోసం ఎంతో ఆసక్తి చూపుతున్నారు. దీంతో కళాకారులు కూడా తాము తయారు చేసిన కళాకృతులకు ఆదరణ లభించడంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



హస్తకళను ప్రోత్సహించాలి..

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ దుస్తులు, గృహ ఉపకరణ వస్తువుల ప్రదర్శనశాలను ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తకళలకు మంచి ఆదరణ ఉంది. దీనికి ప్రభుత్వం చేయూతనిస్తే చిరు వ్యాపారాలు చేసుకుంటూ కొన్ని కుటుంబాలు జీవిస్తాయని, కొనుగోలుదారులకు తక్కువ ధరలో లభిస్తాయని వీరిపై మంచి ఆదరణ ఉందన్నారు.

కస్టమర్లు ఎంతో సంతృప్తిగా కొనుగోలు చేస్తున్నారు..



ప్రతి ఏడాది పండుగ సమయంలో నాగర్‌కర్నూల్‌లో చేనేత హస్తకళ ప్రదర్శన నిర్వహిస్తున్నాం. ప్రదర్శన కాలంలో బయట మార్కెట్ కంటే సరసమైన ధరలకు అందమైన వస్తువులను విక్రయిస్తున్నాం. వీటిని కొనుగోలు చేసిన కస్టమర్లు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో కళాకారులకు కూడా మంచి లాభాలు వస్తున్నాయి.

-పవన్‌కుమార్ మోతి, హస్తకళ ప్రదర్శన మేనేజర్

మురుగు నీరు నిల్వ ఆరోగ్యానికి ముప్పు

- గ్రామపంచాయతీ ముందే ఈ దుస్థితి

నవతెలంగాణ-ఉప్పునుంతల

పంచాయతీ కార్యదర్శి, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం, చోద్యం చూస్తున్న పాలకులు, సంబంధిత అధికారుల పర్యవేక్షణ శూన్యం, హౌస్‌లో తోక పురుగులు జీవనం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పశువులు, గొర్లకు త్రాగు నీరు అవసరాలకు కొన్ని ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన నీళ్ల హౌస్ కొన్ని నెలలుగా నీరు తొలగించకపోగా హౌస్ శుభ్రతకు నోచుకోక మరుగున పడిన నీరు పచ్చగా మారి చెత్త చెదారం చేరి తోకపురుగులతో మంగళవారం పూర్తి అపశుభ్రంగా



మారి దర్శనమిచ్చింది. పర్యావాసనంగా, పేరుకపోయిన కలుషిత నీరు దుర్వాసనను సృష్టిస్తుంది. దోమలను ఉత్పత్తి చేస్తుంది. రోగాలను వ్యాప్తి చేస్తుంది. నివాసితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇది దోమల పెంపకానికి అనువైన ప్రదేశంగా మారడానికి దారి తీస్తుంది. శానిటేషన్ డ్రైవ్‌పై జిల్లా పంచాయతీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని అధికారులు పలు సూచనలు ఇస్తుంటారు. గ్రామపంచాయతీలోని ప్రతి ఇల్లు, వాడ దోమల నివారణకు పాటించేలా అవగాహన కల్పించేవారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్లు సూచనలు, మార్గదర్శకాలు విధిగా పాటించి స్పెషల్ డ్రైవ్‌ను విజయ వంతం చేయాలని అధికారులకు సూచించేవారు. గ్రామపంచాయతీలోనీ సిబ్బంది వీధులను శుభ్రం చేసి ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేం దుకు ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అధికారులు మాటల్లో వినాల్సిందే కానీ ఇక్కడ అధికారులు ఆదేశాలను బేక తారు చేస్తూ విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ఈ చిత్రంలో ఉన్న మురుగునీరు గ్రామపంచాయతీ ముందే ఉండడం విచారకరంగా వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పాలకులు స్పందించి మురుగునీరు నిలువ లేకుండా తగు చర్యలు తీసుకుని గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రజలకు, మూగజీవులకు ఆరోగ్యమైన నీటిని వినియోగంలోకి తేవాలని పలువురు చూచిస్తున్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి జూపల్లి

నవ తెలంగాణ- కోడేరు

కోడేరు మండల కేంద్రంలో బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా బండలాగు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు గ్రామ ప్రజలు నాయకులు మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంబరాలు ఒంటి కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన ఉత్సవం నింపుతుందన్నారు. రైతులకు వ్యవసాయ పనులలో చేదోడు వాదోడుగా ఉండే ఎద్దులు ప్రాముఖ్యతను తెలిపేందుకు ఇటువంటి పోటీలు నిర్వహిస్తారు. వృషభరాశులను రైతులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వాటితో పోటీలు నిర్వహించి రైతులు పడే సంతోషం వెలకట్టలేని పేర్కొన్నారు. వృషభ రాశి లను హింసించకుండా ఇలాంటి పోటీలు నిర్వహించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమల రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి దురెడ్డి బ్రదర్స్ రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి వారి చేతుల మీదుగా మొదటి బహుమతి



రూ.80వేలు యాదిరెడ్డిపల్లి అఖిలేష్ రెడ్డికి అందించారు. రెండవ బహుమతి రూ.60వేలు కొత్తకోట గురునాథరెడ్డి, మూడవ బహుమతి వల్భూర్ తిరుమలేష్ రూ.50వేలు, నాలుగో బహుమతి గద్వాల్ వినయ్‌రాయుడు రూ.40వేలు, 5వ బహుమతి కంచుపాడు సుధాకర్‌రెడ్డి రూ.30వేలు, ఆరో బహుమతి పెద్దగూడ గోపాలకృష్ణ రూ.20వేలు, ఏడవ బహుమతి ఐజ దేవబండ భాస్కర్‌గౌడ్, ఏడవ బహుమతి రేమద్దుల పెద్ద బాలయ్య రూ.10వేలు వృషభ రాజులు బహుమతులు కైవసం చేసుకున్నాయి.

ప్రభుత్వం సుబ్బయ్యకు పద్మశ్రీ ప్రకటించేలా కృషి చేయాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

వజ్రోత్సవాల నిర్వహణకు రూ.25లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు ఆరు దశాబ్దాల కిందటే నిరుపేదలకు ఉచిత విద్యను అందించిన తోటపల్లి సుబ్రమణ్యం శర్మ(సుబ్బయ్య)కు ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించేందుకు ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు కృషి చేయాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బుద్దయ్య, కార్యదర్శి మోహన్‌బాబులు కోరారు. మండలంలోని పాలెంలోని టీఎస్ఎం హైస్కూల్ ఆవరణలో బుధవారం పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవాల నిర్వహణ కమిటీ 14వ సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. 1963 నుంచి 2023 వరకు పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్య హాజరయ్యే వారందరికీ అవసరమైన వసతుల కల్పనకు, పూర్వపు ఆధ్యాపకుల, ప్రముఖులకు సన్మానాలు, పూర్వ విద్యారణలతో పాలెం గ్రామంలో ప్రభావత్ నిర్వహణ పాలెం విద్యాసంస్థలను స్థాపించిన సుబ్బయ్య చరిత్రపై సావనీర్ పుస్తకం ప్రచురణ వంటి అంశాలతో ఏజెండా రూపొందించారు. ఇప్పటికే కళాశాల, పాఠశాలలకు కలర్స్ వేయించినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వజ్రోత్సవాల నిర్వహణ కోసం పూర్వ విద్యార్థులు కాశిరెడ్డి గోపాల్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణగౌడ్, జగన్మోహన్, వస్సరి శివుడు, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్లు రూ.25లక్షల నగదును సమీకరించి అందజేశారు. అలాగే ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి రూ.లక్ష నగదును, ఉప సర్పంచ్ చికాంద్ర రాములు ద్వారా అందజేశారు. బ్యాచ్ల వారీగా పలువురు పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేసినట్లు కోశాధికారులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీకాంతులు తెలిపారు. అనంతరం వజ్రోత్సవాల నిర్వహణపై పలువురు పూర్వ విద్యార్థులు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వెంకన్న ఆలయ చైర్మన్ జున్న శేఖర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు బాలకిష్టయ్య, హనుమంచావు, డాక్టర్ మల్లికార్జున్, నిరంజన్, వంగ ఆంజనేయులు గౌడ్, లక్ష్మీనారాయణ, దామోదర్ రెడ్డి, గోపాల స్వామి, రామచందర్, సోప్పరి రాశన్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజం కోసం కవులు కవిత్వం రాయాలి : మంత్రి

నవతెలంగాణ-కందనూలు

మెరుగైన సమాజం కోసం కవులు కవిత్వం రాయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఉన్నత విలువల కోసం కృషి చేయాలని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాట క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. బుధవారం ఆయన చేతుల మీదుగా (అరసం) అభ్యుదయ రచయితల సంఘం క్యాలెండర్‌ను మంత్రి ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అరసం జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సాహిత్యం అంటే మంచి హితము బోధించేదన్నారు. ప్రజా సాహిత్యం, ప్రజాకళలు వర్ధిల్లాలి అని, రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలు, శాస్త్రీయ, అభ్యుదయ రచనలు చేయాలన్నారు. ఈ సంఘం ద్వారా ప్రజలలోకి విస్తృతంగా ప్రజా సాహిత్యాన్ని ప్రచారం చేయాలని, అదే విధంగా కొత్తగా యువతను సాహిత్యం వైపు రావడానికి కార్యక్రమాలు కవి సమ్మేళనాలు, సాహితీ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఒక మంచి సమాజం కోసం అరసం కృషి చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ తీసుకరావడం



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అరసం జిల్లా అధ్యక్షులు కల్వకోలు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సాయి శంకరాచారి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, జిల్లా కార్యదర్శులు డాక్టర్ గుడేలి శ్రీనయ్య నూనె క్రాంతికుమార్, సీపీఐ జిల్లా నాయకులు ఏసు, లక్ష్మీ నారాయణ, యస్‌టీయూ రాష్ట్ర నాయకులు యస్.ఈశ్వర్, లాయర్ నిరంజన్ పాల్గొన్నారు.



తిరుపతమ్మకు ఉత్తమ సర్పంచ్ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు ప్రజలు

నవతెలంగాణ-తిమ్మాజిపేట

తిమ్మాజిపేట మండలం అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మకు ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను వినియోగించుకొని గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి పనులను సర్పంచ్ అధికారుల సహకారంతో పూర్తి చేశారు. దీంతో జిల్లా ఉత్తమ సర్పంచ్‌గా, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్‌గా అవార్డులతో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈమె సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ వారు హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు ఉన్నారు.

తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర సదస్సు గోడపత్రికలు, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మొసలి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 21వ తేదీన హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో రాష్ట్ర విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షతపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం హాజరవుతారని

కేంద్రం నుంచి రావాల్సినటువంటి విభజన హామీలను అమలు పరచుటకై కృష్ణా జలాలలో రాష్ట్రానికి న్యాయమైన వాటా తేల్చాలని ఉద్యోగ విభజన పూర్తి చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపించాలని పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సంస్థలను ఆస్తులను

విభజించాలని రాష్ట్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు డిమాండ్ చేశారు. చేయాలని భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ లోపాయికారి ఒప్పందంతో పార్లమెంట్ ఎలక్షన్ గెలవాలని ప్రయత్నిస్తుందని బీఆర్ఎస్, బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని పార్లమెంట్ ఎలక్షన్‌లో తగిన గుణపాఠం చెప్పాలని మందిరాల పేరుతో మతాల పేరుతో రాజకీయాలు ఎక్కువ రోజులు నడవమని తెలంగాణ ప్రజలు

చైతన్యమైనటువంటి వారని కాబట్టి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే బీజేపీకి పడుతుందని వెంటనే రాష్ట్ర విభజన హామీలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు ఇంద్రారెడ్డి, తెలంగాణ జన సమితి నాయకులు ఆలకుంట వెంకటేష్, రఘునందన్ రెడ్డి పులేందర్ యాదవ్, మేరాజ్ చందు, సాయి, ఆరిఫ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



IN THE COURT OF TH HON'BLE JUNIOR CIVIL JUDGE NAGARKURNOOL DISTRICT AT: KALWAKURTHY
O.S.No.499 OF 2021

BETWEEN:-
Banne Yadamma ...Plaintiff
AND
Sirige Lingamaiah & 15 Others ...Defendants

To,
D-1 to D-16,
1.Sirige Lingamaiah, S/o.Late Ramulu,A/a.56 yrs,Occ:Agriculture
2.Sirige Parvathalu, S/o.Lingamaiah, A/a.42 yrs,Occ: Agriculture,
3.Sirige Ramaswamy, S/o.Bachanna, A/a.52 yrs, Occ: Agriculture,
4.Sirige Thirupathaiah, S/o.Bachanna, A/a.46 yrs,Occ: Agriculture,
5.Sirige Bakkamma, W/o.Parvathalu, A/a.52 yrs, Occ: Agriculture,
6.Sirige Laxmamma, W/o.Lingamaiah,A/a.51 yrs,Occ: Agriculture,
7.Sirige Parvathamma,W/o.Bachanna,A/a. 64 yrs, Occ: Agriculture,
8.Sirige Mallaiah, S/o.Balaiah, A/a.57yrs, Occ: Agriculture,
9.Sirige Beeraiah, S/o.Mallaiah, A/a.32 yrs, Occ: Agriculture,
10.Sirige Parvathalu, S/o.Balaiah, A/a.60 yrs, Occ: Agriculture,
11.Sirige Ramulamma, W/o.Beeraiah, A/a.55 yrs, Occ: Agriculture,
12.Sirige Alivela, W/o.Mallaiah, A/a.39 yrs, Occ: Agriculture,
13.Sirige Venkataiah, S/o.Beeraiah,A/a.45yrs, Occ:Agriculture,
14.Sirige Jangamaiah, S/o.Ramulu, A/a.57 yrs, Occ: Agriculture,
15.SirigeKrishnaiah,S/o.Beeraiah A/a.42 yrs, Occ: Agriculture,
16.Sirige Mallaiah, S/o.Jangamaiah, A/a.33 yrs, Occ: Agriculture,
All are R/o.Thurkalapalle Village, Kalwakurthy Mandal, Nagarkurnool District Pin: 509324.

The plaintiff herein had filed the above suit for Declaration of title and Consequential Injunction in respect of suit schedule property against the defendants including all of you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 24.01.2024 at 10.30 a.m.** Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this notice

[BY ORDER OF THE COURT]
Sd/- M/s.N.PANDU, Advocate.
Shobanagar Colony, Turkayamjal, Hyderabad.

కర్ణాటక మాజీ స్పీకర్‌కు శుభాకాంక్షలు



అయిజ : హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్‌లో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి కర్ణాటక మాజీ స్పీకర్ కేఆర్ రమేష్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీ సీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి ఎండీ. ఫిరోజ్ , జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ వైస్‌ప్రెసిడెంట్ వీ.పాండురంగా రాజు,సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సెక్రటేరియట్‌లోని బీసీ సంక్షేమ శాఖ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బీసీల అభివృద్ధి , సంక్షేమం కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, విద్యా, వైద్య, బీసీ సంక్షేమ హాస్టల్, గురుకుల పాఠశాలకు వసతులు కల్పించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

జిల్లా ఆస్పత్రిలో ..
అరుదైన నోటి ఆపరేషన్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో వైద్యులు బుధవారం అరుదైన నోటి సంబంధిత ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. మద్దూరు మండలం చింతల్ దిన్నె గ్రామానికి చెందిన నందిని (18) గత కొంత కాలంగా నోటి సంబంధిత వ్యాధితో బాధపడుతు మాట్లాడడానికి ఇబ్బంది పడుతుండేది, ఈ క్రమంలో వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి రాగా రోగిని పరీక్షించిన వైద్యులు నాలుక కింద ఏర్పడిన గడ్డలను తొలగించాలని నిర్ణయించారు. ఈ మేరకు దాదాపు గంట పాటు శ్రమించి ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. నోట్లో లాలాజల గ్రంధులు మూసుకుపోవడంతో నాలుక కింద గడ్డల మాదిరిగా ఏర్పడతాయని, ఇది నాలుక క్యాన్సర్‌కు దారితీస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ చేసిన వారిలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంజిత్ కుమార్, డాక్టర్లు మల్లికార్జున్, నీలవర్ణ , విజయలక్ష్మి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార భవనాలను..
వినియోగంలోకి తీసుకురావాలని వినతి



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన మూడు భవనాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోటకొండ గ్రామ సీపీఐ(ఎం) నాయకులు బుధవారం నారాయణపేట మండల పరిషత్ సూపరింటెండెంట్ శోభారాణి కి వినతిపత్రం సమర్పించారు. లక్షలు ఖర్చు పెట్టి నిర్మించిన భవనాలను ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచారని , గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరే అవకాశమున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. గ్రామంలో నిరుద్యోగ యువత వ్యాపారం చేసుకు నేందుకు టెండర్ ద్వారైనా సరే అవకాశం కల్పించాలని కోరినప్పటికిని పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం లక్షల రూపాయల ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలరాం, సీపీఐ(ఎం)గ్రామ కార్యదర్శి గుండెగారి దస్తప్ప, సీపీఐ(ఎం) గ్రామ నాయకులు వేపూరినరసింహ, గొల్ల మల్లేష్ , తీగలరవి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా పనులు

- సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి



ఊట్కూర్ : ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు తెలిపిన సమాచారాన్ని అభివృద్ధి పనులను రికార్డులో నమోదు చేసుకున్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి 2024 -2025 యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దశల వారీగా అభివృద్ధి పనులను గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు . అలాగే తదితర పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి గ్రామంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వార్డ్‌మెంబర్లు, నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి , జగదీష్ గౌడ్ , ఆశా వర్కర్స్ , అంగన్వాడీ టీచర్స్ , ఈజీఎస్ సిబ్బంది , గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్గడ్ పల్లిలో..

ఊట్కూర్ మండలంలోని ఎర్గట్‌పల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు . ప్రణాళికలో భాగంగా మట్టి కాలువలు, ఫారం ఫండ్స్ , కుంటలు , రోడ్ల పాటు కాలువలు పంట కాలువలు పనులు చేసుకోవచ్చని ఎస్ ఆర్ ఈ జీ ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ అన్నారు. మీటింగ్ గాను రైతులకు నిర్మించుకోవడానికి వారి పట్టా పాస్ పుస్తకాలు జాబ్ కార్డ్ జిరాక్స్ ఇవ్వాలని సూచించారు. పశువులు, గొర్రెల పాకలు , కోళ్ల షెడ్లు నిర్మించుకోవడానికి ఉన్నాయని, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలు పెరిగే విధంగా చూడాలి..

మండలంలోని ఎర్గట్‌పల్లిలో నర్సరీని ఎస్ ఆర్ ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కలు పెరిగే విధంగా చూడాలన్నారు. నర్సరీలో మొలకలు రాని బెడ్లు, మళ్లీ విత్తనాలు నాటాలని సూచించారు.

ప్రతి ఒక్కరికీ గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ సేవలు

అయిజ : గుడ్ లైఫ్ సేవలు ప్రతి ఒక్కరికీ అని గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ శ్యాం గుంటి పేర్కొన్నారు. అయిజ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి వివిధ చర్చిల్లో వి.బి.ఎస్. వాలంటీర్ల ద్వారా నిర్వహించి చిన్నారులకు దేవునితో దగ్గరగా ఎలా ఉండాలో శిక్షణ ఇచ్చారు. అనంతరం బుధవారం భారీ ఎత్తున దాదాపు పదివేల మంది చిన్నపిల్లలతో మొదటి ప్రాధాన్యత ఎవరికి ఎందుకు ఇవ్వాలి అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు మొదటి ప్రాధాన్యత దేవునికి ఇవ్వాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు లభించడమే కాకుండా సరైన జీవన క్రమంలో నడిచి ఉన్నత స్థాయిలో నిలుస్తారని తెలిపారు. ఈ మినిస్ట్రీస్ ద్వారా వికలాంగులకు మందులు, ట్రైసైకిల్స్, ఆహారం అందిస్తూ, పేదలకు కంటి పరీక్షలు, వైద్యం అందిస్తూ, జీఎల్ ఎం ద్వారా పేద విద్యార్థులకు ఐజా పట్టణంలో దాదాపు 2 వేల మందికి పైగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేశామని తెలిపారు. దేవునికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక, ప్రాంతాల్లో సుమారు ఒక లక్ష చిన్నారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎల్‌ఎం సభ్యులు టాక్ జాన్సన్, సైమన్, జాన్ డేవిడ్, శ్యాంబాబు, యుగంధర్, డేవిడ్,సుజిత్, రత్నాకర్ , అయిజ జీఎల్‌ఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి ఫిబ్రవరి 2 వరకు..
పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నారాయణపేట జిల్లాలోని మున్సిపాలిటీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నారాయణపేట, మక్తల్, కోస్గి మున్సిపాలిటీలలో ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని సూచించారు. అన్ని వార్డులలో రహదారుల వెంబడి ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచడం, వార్డులలోని డ్రైనేజీలలో పూడికను తొలగించి శుభ్రపరిచడం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో , దేవాలయల ప్రాంగణలను శుభ్రపర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. మిషన్ భగీరథ ద్వారా నీరు ప్రతి ఇంటికి చేరుతున్నాయా ? లేదా తెలుసుకోవాలన్నారు. రోడ్ల ప్రక్కన పిచ్చి మొక్కలు తొలగించాలని, డ్రైనేజీలు పరిశుభ్రం చేయాలన్నారు. అనుమతి లేని డబ్బాలను తొలగించాలని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీలో పందుల సంచారం ఎక్కువగా ఉన్నదని, పందుల యజమానులకు నోటీసులు అందజేసి అవసరమైతే పోలీసు సహకారంతో పందులను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలోని వార్డులలో తాగునీటి సమస్య లేకుండా చేయాలన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త చెదారం ప్లాస్టిక్ తొలగించి డంపింగ్ యార్డ్‌కు పంపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.





వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి..

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తాగునీటి సమస్యపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ తాగునీరు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి ఇబ్బంది ఉంటే వాటిని పది రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నుంచి ఏఈ లు గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసు కోవాలన్నారు. ప్రతి గురువారం సర్పంచ్ సంతకం తీసు కున్న కాపీ వాటర్ ట్యాంక్ నిర్వాహకులు చూపాలన్నారు. ధన్వాడ మండలంలో ఎక్కువగా నీటి సమస్య ఉన్నదని వెం టనే పరిష్కరించాలన్నారు. షెడ్యూల్డ్ ప్రకారం గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గ్రామాలలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి.. ఎన్ని కుళాయిలు ఉన్నాయి. వాటి వివరాలు, టెస్టింగ్ రిపోర్టులు పంపాలన్నారు. స్పెసఫిక్ ప్రకారం కుళాయిలకు నీరు వదిలి పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వికాస వేదిక ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల గిరక పోటీలు



మరికల్ : మండలకేంద్రంలో బుధవారం వికాస వేదిక ఆధ్వర్యంలో ఎద్దుల గిరిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 మంది పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికీ వికాస వేదిక ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింద ఎలిగేళ్ల రాములు 8 తులాల వెండి కడెం, రెండవ బహుమతి మరికల్ నరేష్ 5 తులాల వెండి కడియం, మూడవ బహుమతిని మరికల్ అంజి 3 తులాల వెండి కడెం అందజేశారు. వికాస వేదిక కన్వీనర్ కాటెకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వికాస వేదిక హెల్త్ క్యాంపులు, సంక్రాంతి పండుగ ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు, ఎడ్లబండ్ల గిరకల పోటీలు, రైతుల సంతోషం కోసం మరికల్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా వికాస వేదిక బృందం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కె గోవర్ధన్, దాతలు జంగిడి రవి, జె మల్లయ్య ఎల్ రాములు, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీ. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, ఓటీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కే డీ ఆర్, జిల్లా వైస్ చైర్మన్ సురేఖరెడ్డి, ఎంపీటీసీ సీమ గోపాల్, ఎంపీటీసీ సుజాత శ్రీనివాసులు, కో ఆప్షన్ నెంబర్ మతిన్, పోటీలో పాల్గొన్న ట్రాక్టర్ యజమానులు, దండు ముగులప్ప, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మరికల్ వికాస వేదిక అధ్యక్షులు కాటే కొండ ఆంజనేయులు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , వికాస వేదిక బృందం సభ్యులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

వరిపైర్లకు నీటిని విడుదల చేయాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : మక్తల్ నియోజకవర్గంలో వరిపంటల సాగుకు నీటిని విడుదల చేయాలి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యా లయంలో అన్ని శాఖల అధికారులకు జిల్లా సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుతో పాటు మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని మాట్లాడారు. మక్తల్ నియోజవర్గ రైతులు వరి పంటల సాగుకు నీటిని వదలాలని సంబంధిత అధికారులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. తదితర అంశాలపై ఎమ్మెల్యే చర్చించారు.

అధ్వానంగా నియోజకవర్గ రోడ్లు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ నుంచి గట్టువరకు రోడ్డు గుంతలమయంగా మారింది. దమ్ము ధూళి ఉండటంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు గురై పలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. జిల్లా ఆర్ అండ్ బీ అధికారులు , కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా రోడ్లు అధ్వానంగా మారాయని, దీంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని వాహనదారులు, ప్రజలు పేర్కొంటున్నారు. అదేవిధంగా రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడ్తామని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్లు గద్వాల బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి సునంద్ అన్నారు. అదేవిధంగా గట్టు మండల బీఎస్పీ అధ్యక్షుడు తిమ్మప్ప కూడా ఈ విధమైన రోడ్డుకు నిర్లక్ష్యం వహించిన అధికారులు, కాంట్రాక్టర్లను వెంటనే సస్పెండ్ చేసి వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భక్త రంజకంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- ఆలయ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డి



బిజినేపల్లి : పాలెం వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలను భక్త రంజకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలోని అలువేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు బుధ వారం తెలిపారు. ప్రతి ఏడాది పెరుగుతున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించు కున్నామన్నారు. ఈసారి 4 వేలకు పైగా భక్తులకు అన్నదానం, 500 మంది కళ్యాణోత్సవాలు జరిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమ్యే నిధుల సేకరణకు ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖులను, దాతలను కలిసి సానుకూలంగా స్పందిస్తునట్లు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే హెచ్ఎస్ కంపిని ఆర్థిక సాయంతో నిర్మించిన అర్చకుల వసతి గృహాలను ఈ నెల ఆఖరు వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి అర్చకులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ సీహెచ్ రంగారావు, ఆలయ కమిటీ సభ్యులు సొప్పరి బాలస్వామి, పెద్ద కురుమయ్య, గాడి, సురేందర్, గంధం నిఖిత వెంకటేశ్వర్లు, గోపాల స్వామి, ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు, జయంత్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని..
పరామర్శించిన జెడ్పీటీసీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని మారేడు మాన్ దిన్నే గ్రామానికి చెందిన వీరపాగ సుధాకర్‌అనారోగ్యంతోబాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ వెంటనే గ్రామానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాల వేసి ప్రగడ సానుభూతి తెలిపారు. అలాగే తమ కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటానని, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరపాగ అరవింద్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.



ఏడవ ఐఎస్ఎల్ నవీకరణలు ప్రారంభం



కొల్లాపూర్ : పట్టణ పరిధిలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆటలలో ప్రతిభ కనబరుస్తున్నారు బుధవారం నిర్వహించిన ఏడవ ఐ ఎస్ ఎల్ నవీకరణలు శుభారంభం, ప్రస్తుతం జరుగుతున్న 7వ ఐ ఎస్ ఎల్ ఉట్నూర్‌లో మా అథ్లెటిక్స్ అకాడమీ (డిండి-ఉప్పలవాయి) అథ్లెట్లు 800 మీటర్లలో మూడు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు కీర్తన వెల్దండ 8 మీటర్స్ లో గోల్డ్ మాధుప్రియ-కొల్లాపూర్ - సిల్వర్ సంతోష్-ఉప్పల్వాయి- సిల్వర్ క్రీడాకారులు, కోచ్‌లు- మిస్టర్ పరుష్‌రామ్, శ్రీ అమలకంటి సురేష్, సంబంధిత ప్రిన్సిపాల్స్ పిడి,,పిఇటిఎస్‌లకు ఉపాధ్యాయులు పలువురు అభినందనలు తెలిపారు.